Chola

**Name of the Publication:** Andhra Prabha

**Date:** 25.11.2013

**Edition:** Vijayawada

**Headline:** Social Awareness Program "Sacha Saathi"

# సామాజిక అవగాహన శిబిరం సచ్చాసాధీ

**పటమట, నవంబర్ 23 (కె ఎన్ఎన్) :** మురుగప్ప గ్రూప్‌కు చెందిన ఆర్థిక సేవల విభాగం చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ రెండు రోజుల సామాజిక అవగాహన శిబిరం సచ్చాసాధీను ఆటోనగర్‌లో శనివారం ప్రారంభించినట్లు సంస్థ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ట్రక్కర్లు, డ్రైవర్లు, ఫ్లీట్ నిర్వాహకుల అవసరాలను అర్థం చేసుకునే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయటంతో పాటుగా సుశిక్షితుల సూచనలు, కౌన్సెలింగ్ ద్వారా వారి జీవితాలకు అదనపు విలువను తగురీతిలో సహాయం అందిస్తామన్నారు. ఈ శిబిరంలో ఆరోగ్య పరీక్షలు, వాహన నిర్వాహణ సలహాలు భద్రంగా వాహనం నడప టంలో మెళకువలు, ప్రాథమిక చికిత్స శిక్షణ, రుణాలు, పథకాల పట్ల అవగాహన, వారిపిల్లల ప్రత్యేకమైన కెరీర్ కోసం కౌన్సెలింగ్ నిర్వహించారు.